# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 400 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, మంగళవారం.01.07.2025 పేజీలు :6 వెల : రూ.4


## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి







## తెలంగాణ బీజేపీలో చక్రం తిప్పిన చంద్రబాబు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 30**

చంద్రబాబు నాయుడుకి అత్యంత సన్నిహితుడైన ఎన్. రామచందర్ రావును తెలంగాణ బీజేపీ అధ్యకుడిగా ఖరారు చేసిన అధిష్టానం ఈటల రాజేందర్‌కు అధ్యక్ష పదవి రాకుండా చెక్ పెట్టిన బీజేపీ సీనియర్ నాయకులు రామచందర్ రావును నామినేషన్ వేయాలని ఆదేశించిన అధిష్టానం

## ఆ గ్రామాలను తెలంగాణలో కలపండి తుమ్మల



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 30**

భద్రాచలం సమీపంలోని ఎటపాక, కన్నాయిగూడెం, పిచుకలపాడు, పురుషోత్తపట్నం గ్రామాలను తెలంగాణలో కలపాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షాను మంత్రి తుమ్మల కోరారు. పోలవరం ముంపు కింద వీటిని ఏపీలో కలిపారని, దీనివల్ల పాలనాపరమైన సమస్యలు ఏర్పడుతున్నాయని వివరించారు. అభివృద్ధికి ఇబ్బందులు వస్తున్నాయన్నారు. భద్రాచలం ఆలయ భూములు ఏపీలో కలవడంతో వాటి నిర్వహణకూ ఆటంకాలు వస్తున్నాయన్నారు.

## పాశమైలారం అగ్నిప్రమాదంపై వివరాలను అడిగి తెలుసుకున్న ముఖ్యమంత్రి రేవంత్




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 30**

సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామికవాడలోని ఒక రసాయన పరిశ్రమలో జరిగిన అగ్ని ప్రమాదంపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంపై ముఖ్యమంత్రి విచారం వ్యక్తం చేశారు. సహాయక చర్యలను ముమ్మరం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రమాదంలో చిక్కుకున్న కార్మికులకు కాపాడటానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, గాయపడిన వారికి అత్యవసర వైద్య సహాయం అందించాలని ఆదేశించారు.

## నక్సలైట్లకు లొంగిపోయే ఆఫర్ ఇచ్చిన అమిత్ షా !



**ఢిల్లీ)హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 30**

ఆపరేషన్ కగార్ పేరుతో. నక్సలైట్లను నిర్మూలించేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా. కాల్పుల విరమణ, చర్చలు వంటి ప్రతిపాదనలకు ఎలాంటి స్పందన వ్యక్తం చేయలేదు. కానీ ఇప్పుడు మాత్రం నక్సలైట్లకు ఓ ఆఫర్ ఇచ్చారు. అందరూ హింసను వదిలేసి.. లొంగిపోవాలని పిలుపునిచ్చారు. నిజామాబాద్ లో పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభోత్సవానికి వచ్చిన అమిత్ షా బహిరంగసభలో మాట్లాడారు. దేశంలో నక్సలిజం లేకుండాచేయాలన్నది మోదీ లక్ష్యమన్నారు. వచ్చే ఏడాది మార్చి 30లోపు నక్సలిజాన్ని అంతం చేస్తామన్నారు. నక్సలైట్లు అందరూ జన జీవన స్రవంతిలోకి రావాలని ఇప్పటికే పది వేల మంది లొంగిపోయారని గుర్తు చేశారు. నక్సలైట్ల ప్రధాన స్థావరాల్ని గుర్తించి.. భద్రతా బలగాలు దాడులు చేస్తున్నాయి. పెద్ద ఎత్తున నక్సలైట్లు ఎదురు కాల్పుల్లో చనిపోతారు. ఇందులో అగ్రనేతలు కూడా ఉన్నారు. నక్సల్స్ ఉద్యమానికి ఆదరణ తగ్గడం, కొత్తగా ఆ ఉద్యమంలో చేరేవారు కూడా లేకపోతూండటంతో రోజు రోజుకు మావోయిస్టు క్యాడర్ బలహీనపడుతోంది. ఉన్న కొద్ది మంది అగ్రనేతల్ని కూడా పట్టుకుని కాల్చి చంపేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ క్రమంలో దేశంలోని మావోయిస్టు సానుభూతిపరుల నుంచి కూడా. లొంగిపోయి ప్రజాస్వామ్య పథంలో పోరాటం చేయాలన్న సూచనలు వస్తున్నాయి. ఇప్పుడు అమిత్ షా కూడా అలాంటి ఆఫరే ఇస్తున్నారు. మరి ముఖ్యనేతలంతా ఈ ఆఫర్ వినియోగించుకుంటారా ?

## ఈటల రాజేందర్‌కు దారేది ?

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 30**

తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవిపై ఎన్నో ఆశలు పెట్టుకున్న ఈటల రాజేందర్‌కు షాక్ తగిలింది. ఇక ప్రకటనే తరువాయి అని ఆయన ఊహల్లో ఉన్నారు. కానీ పదవి చేజారిపోయింది. పెద్దగా రేసులో వినిపించని పేరు రామచంద్రరావుకు అవకాశం దక్కింది. ఇప్పుడు ఈటల రాజేందర్ పరిస్థితి ఎటూ కాకుండా అయిపోయినట్లయింది. ఆయను గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా సీఎం అభ్యర్థిగా ప్రధాని మోదీ పరోక్షంగా ప్రచారం చేశారు. బీసీ సీఎం నినాదంతో ఆయననే ముందు పెట్టారు. కానీ ఫలితాలు రాలేదు. మల్కాజిగిరి నుంచి ఎంపీగా గెలిచిన తర్వాత కేంద్ర మంత్రివర్గంలో చాన్స్ వస్తుందనుకున్నారు. కానీ బండి సంజయ్, కిషన్ రెడ్డిలకు చాన్స్ రావడంతో ఈటలకు బీజేపీ అధ్యక్ష పదవి ఇస్తారని అనుకున్నారు. కానీ రాను ఆయనకు వ్యతరేకంగా బలమైన వర్గం హైకమాండ్ వద్ద ప్రచారం చేయడం ప్రారంభించంది. చివరికి అది .. నిన్నగాక మొన్న పార్టీలోకి వచ్చిన వారికి ఇవ్వడం కన్నా ఎప్పటి నుంచే పార్టీలో ఉన్న వారికి ఇవ్వడం బెటరని హైకమాండ్ ఫిక్సయింది. ఈటల రాజేందర్ మొదటగా బీజేపీలో చేరకుండా కాంగ్రెస్ లో చేరినట్లయితే



ఆయన ఈ పాటికి కేబినెట్ లో ఉండేవారు. రేవంత్ తో మంచి సంబంధాలు కూడా అప్పట్లో ఉండేవి. ఇప్పుడు ఆయన బీజేపీలో మరో నాలుగేళ్లు ఎంపీగా గడపాల్సి ఉంటుంది. ఇటీవలి కాలంలో బీఆర్ఎస్ కు మద్దతుగా మాట్లాడుతున్నారన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. బీఆర్ఎస్ పరిస్థితి మళ్లీ మెరుగుపడితే.. అధికారంలోకి వస్తుందనుకుంటే.. ఈటల రాజేందర్ మళ్లీ ఆ వైపు చూసే అవకాశాలు ఉన్నాయన్న అభిప్రాయం వినిపిస్తోంది.

## మీకో దండం మీ పార్టీకో దండం బీజేపీకి రాజాసింగ్ రాజీనామా

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 30**

తెలంగాణ బీజేపీలో రాష్ట్ర అధ్యక్ష ఎన్నికల కల్లోలం రేపింది. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. బీజేపీకి రాజీనామా చేస్తున్నట్లు సోమవారం ప్రకటించారు. చాలాకాలం తర్వాత బీజేపీ కార్యాలయానికి వచ్చిన ఆయన.. కాసేపటికే ఈ ప్రకటన చేయడం గమనార్హం. తెలంగాణ బీజేపీలో రాష్ట్ర అధ్యక్ష ఎన్నికల కల్లోలం రేపింది. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. బీజేపీకి రాజీనామా చేస్తున్నట్లు సోమవారం ప్రకటించారు. చాలాకాలం తర్వాత బీజేపీ కార్యాలయానికి వచ్చిన ఆయన.. కాసేపటికే ఈ ప్రకటన చేయడం గమనార్హం. రాంచందర్‌రావుకు పార్టీ పగ్గాలు అప్పగించడంపై తీవ్ర అసంతృప్తితో ఉన్నా. బీజేపీ అధ్యక్ష పదవికి నామినేషన్ వేయాలనుకున్నా. కానీ, నా మద్దతుదారుల్ని బెదిరించారు. నామినేషన్ వేయడానికి వస్తే.. వేయనివ్వలేదు. వాళ్లు అనుకున్న వాళ్లకే పదవి ఇచ్చారు. అందుకే బీజేపీకి రాజీనామా చేస్తున్నా. రాష్ట్ర అధ్యక్షుడికి రాజీనామా లేఖ ఇవ్వడానికే వచ్చా. నాకు మద్దతుగా ముగ్గురు కౌన్సిల్ సభ్యులు కూడా రాజీనామా చేశారు. రాజాసింగ్ మా పార్టీ సింబల్ మీద గెలిచాడు ఇప్పుడు బీజేపీ ఎమ్మెల్యే కాదని, సస్పెండ్ చేయాలని కిషన్‌రెడ్డే స్పీకర్‌ను కోరాలి.





తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలని ఎంతో పోరాడాం. కానీ, పార్టీ అధికారంలోకి రాకూడదనే ఎక్కువ మంది కోరుకుంటున్నారు. బీజేపీ కోసం సర్వం ధారపోశాను. నేను, నా కుటుంబం టెర్రరిస్టుల టార్గెట్‌లో ఉన్నాం. పార్టీ కోసం ఇంత పని చేసినా ఏం లాభం?. అందుకే పార్టీకి లవ్ లెటర్ ఇచ్చి వెళ్తున్నా. మీకో దండం.. మీ పార్టీకో దండం. లక్షల మంది కార్యకర్తల బాధను ప్రతిబింబించే రాజీనామా ఇది(అంటూ లేఖను చూపించారాయన). బీజేపీకి రాజీనామా చేసినా.. హిందుత్వం కోసం పోరాడుతూనే ఉంటాను అని రాజాసింగ్ ప్రకటించారు.

## ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షుడిగా మాధవ్ విధేయతకు పట్టం!

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూన్ 30**

ఏపీ బీజేపీ అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ పేరు ఖరారు అయినట్లుగా తెలుస్తోంది. నామినేషన్ వేయమని ఆయనకు సమాచారం వచ్చినట్లుగా తెలుస్తోంది. రాయలసీమ రెడ్డి వర్గానికి ఈ సారి అవకాశం వస్తుందని చాలా మంది అనుకున్నారు. గత కొన్నాళ్లుగా రాయలసీమకు చాన్స్ దక్కడం లేదు. పదవులు కూడా కోస్తా ప్రాంతానికే ఇస్తున్నారు. కేంద్ర మంత్రి పదవులు, రాజ్యసభ పదవులు కూడా వారికే ఇస్తున్నారు. అధ్యక్ష పదవి కూడా.. రాయలసీమ ప్రాంత నేతకు ఇచ్చి దశాబ్దాలు అవుతోంది. అందుకే ఈ సారి కిరణ్ కుమార్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి లాంటి వాళ్లు చాలా ఆశలు పెట్టుకున్నారు. కానీ హైకమాండ్ వేరుగా ఆలోచించింది. మాధవ్ ..బీజేపీకి అత్యంత నమ్మకస్తుడు. ఆయన తండ్రి పీవీ చలపతిరావు ఆరేళ్ల పాటు ఏపీ బీజేపీ అధ్యక్షుడిగా పని చేశారు. బీసీ వర్గానికి మాధవ్ కూడా చురుకైన నేతగా గుర్తింపు పొందారు. కూటమి పార్టీలను సమన్వయం చేసుకోవడంలో ఆయన సమర్థత చూపుతారని హైకమాండ్ భావించినట్లుగా తెలుస్తోంది. కిరణ్ కుమార్ రెడ్డి గత ఎన్నికలకు ముందుపార్టీలోకి వచ్చారు.



విష్ణువర్ధన్ రెడ్డిపై వైసీపీ ముద్ర ఉంది. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఆ పార్టీకి అనుకూలంగా ఉండేవారని.. అమరావతిపై కించ పరిచే వ్యాఖ్యలు చేయడం.. ఇతర కారణాలతో ఆయన ఇమేజ్ దిగజార్చుకున్నారని చెబుతున్నారు. ఈ కారణంగా రాయలసీమ రెడ్డి నేతల కన్నా.. మళ్లీ కోస్తా నేతకే చాన్సివ్వాలని నిర్ణయించుకున్నట్లుగా తెలుస్తోంది.

## గంజాయి విక్రయిస్తే ఆస్తులు జప్తు చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూన్ 30 ఆంధ్రప్రదేశ్ : మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలతో సీఎం చంద్రబాబు ఆదివారం సమావేశమైన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గంజాయి విక్రయాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. గంజాయి బ్యాచ్‌ను కాపాడాలి అనుకునే వారిని కూడా గంజాయి బ్యాచ్‌గానే పరిగణిస్తామని, గంజాయి విక్రయించే వారి ఆస్తులు జప్తు చేస్తామని హెచ్చరించారు. వారి కుటుంబాలకు ఎలాంటి సంక్షేమ పథకాలు రాకుండా నిలిపివేస్తామన్నారు.



# రెండు నెలలుగా జీతం లేక అవస్థలు 108 సిబ్బంది




నివాస్ న్యూస్ ప్రతినిధి.నారాయణపేట జిల్లా తెలంగాణ ప్రభుత్వం 108 అంబులెన్స్ సర్వీస్ పథకం ఈఎంఆర్ అనే సంస్థ ఆధ్వర్యంలో నడుస్తుంది 24/7 అందుబాటులో ఉండి ఏ ఏ ప్రమాద బాధితుడికి అత్యవసర వైద్య సహాయం అవసరం వచ్చిన క్షణంలో ఆ సంఘటన స్థలాన్ని చేరుకొని మేము మీకు ఆపద్బాంధవుల్లాగా సహాయం చేస్తాము అలాంటి ఆపద్బాంధవులకు ఈ ప్రభుత్వం ఆరోగ్య శాఖలో 108 అంబులెన్స్ సిబ్బందికి గత రెండు నెలల నుంచి ప్రభుత్వం నుంచి నిధులు విడుదల కాకపోవటంతో, ఉద్యోగుల యొక్క కుటుంబాలు పోషించడానికి భారంగా మారిందని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే ప్రభుత్వ అధికారులు స్పందించి వెంటనే జీతాలు రిలీజ్ చేయాలని ముఖ్యమంత్రి కి మరియు ఆరోగ్య శాఖ మంత్రి కి సిబ్బందివేడుకుంటున్నారు

# కార్మిక ,కర్షక జూలై 9 సమ్మెను విజయవంతం చేద్దాం.

## పుంజనూర్ ఆంజనేయులు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా. శతాబ్ది కాలం నుంచి కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను సవరించి, కొన్నింటిని రద్దుచేసి యజమానులు అనుకూలంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్ డిఎ ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడ్ను రద్దు చేయాలని కోరుతు జూలై 9 న జరిగే సమ్మెలో అంగన్వాడి ఉద్యోగులు పాల్గొనాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూర్ ఆంజనేయులు పిలుపునిచ్చారు. సోమవారం రోజు కృష్ణ మండల కేంద్రంలో కృష్ణ మండల అంగన్వాడీ సూపర్వైజర్ అరుణ గారికి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలకు పొడిగించడం ,సంఘం పెట్టుకొని సంఘటితంగా పోరాడే రాజ్యాంగపు హక్కును కాదనడం తదితర అనేక కార్మిక వర్గానికి నష్టం కలిగించే నాలుగు కార్మిక కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జూలై 9 న జరిగే దేశవ్యాప్త కార్మిక కర్షక జాతీయ సమ్మెలో పాల్గొనాలని కోరారు . ప్రభుత్వాల విధానాల వల్ల కార్మికులకు రైతులకు ప్రజలకు నష్టం కలిగిస్తే ఉద్యమించడమే మార్గం తప్ప మరొకటి లేదని తెలిపారు. లక్షల కోట్ల రూపాయలు బడా పెట్టుబడిదారులకు పారిశ్రకవేత్తలకు రునమాఫీలు ప్రకటిస్తున్న అంగన్వాడి ఉద్యోగులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు . పిఎఫ్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత ఒంటి సదుపాయాలు కార్మిక కర్షక సమ్మెతో నైనా ప్రభుత్వాలు దిగివచ్చి కార్మికులను కట్టు బానిసత్వంలోకి నెట్టే నాలుగు కార్మిక కోడ్లను వెంటనే రద్దు చేయాలని కార్మిక హక్కులను కాపాడాలని కోరారు . ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకురాలు మల్లమ్మ, లీలావతి, దౌలత్బీ ,కమల, మంజుల, జయంతి, విజయలక్ష్మి, అనిత, చంద్రకళ, జయ ,సుమిత్ర కవిత,తదితరులు పాల్గొన్నారు

# తెలుగు రాష్ట్రాల్లో కొత్తగా 84 అసెంబ్లీ స్థానాలు?



హైదరాబాద్ వివాస్ న్యూస్ జూన్ 30

తెలుగు రాష్ట్రాల్లో పునర్విభజనతో 84 అసెంబ్లీ నియోజకవర్గాలు పెరగొచ్చని తెలుస్తోంది. వచ్చే ఏడాది చేపట్టే జనగణన ఆధారంగా ఏపీలో 50, టీజీలో 34 కొత్త స్థానాలు ఏర్పాటు కానున్నట్లు అంచనా. ఇదే జరిగితే ఏపీలో 175 నుంచి 225, టీజీలో 119 నుంచి 153కు ఎమ్మెల్యే సీట్ల సంఖ్య పెరుగుతుంది. 2027లో జనగణన పూర్తయ్యాక డీలిమిటేషన్తో అసెంబ్లీ, లోక్సభ స్థానాల పెంపు ప్రక్రియ జరగనుంది. దీంతో రాజకీయ సమీకరణాలు మారే అవకాశముంది.

# ఎస్ఐ రాణా ప్రతాప్ భార్య పురుగుల మందు తాగి ఆత్మహత్య.



ఖమ్మం జిల్లా నివాస్ న్యూస్

జూన్ 30ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలానికి చెందిన జిఆర్పి ఖమ్మం ఎస్సై రాణా ప్రతాప్ భార్య రాజేశ్వరి ఆత్మహత్య. ఎస్సై తో సహా కుటుంబ సభ్యులు కలిసి దాడి చేసి చంపారని ఆరోపిస్తున్న మృతురాలి బంధువులు. మృతురాలిని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలింపు. మొదటి నుంచి రాణా ప్రతాప్ ది దురుసు ప్రవర్తన.. వివాదస్పదుడిగా అతనికి పేరుంది. ఖమ్మం లో ట్రైని ఎస్సైగా ఉన్న సమయంలో గన్ను చూపెట్టి బెదిరించి , దాడి చేసిన రాణా ప్రతాప్..

# అర్ధరాత్రి నుంచి కొత్త రైల్వే ఛార్జీలు



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 30

నేటి అర్ధరాత్రి నుంచి కొత్త రైల్వే ఛార్జీలు, తత్కాల్ టికెట్ బుకింగ్ లో ఆధార్ తప్పనిసరి నిబంధన అమలులోకి వస్తున్నది. ఇందుకు సంబంధించి అన్ని జోన్ల మేనేజర్లకు రైల్వే బోర్డు సర్క్యులర్ జారీ చేసింది. సెకండ్ క్లాస్ ఆర్డినరీకి 501 కిలో మీటర్ల నుంచి 1,500 కిలో మీటర్ల వరకు రూ. 5 చొప్పున టికెట్ రేట్ పెంచారు. 500 కిలో మీటర్ల లోపు సాధారణ ఛార్జీలు ఉంటాయని పేర్కొన్నారు.

# మణుగూరు రోడ్డుపై ఆవుల హల్చల్ ప్రమాదాలు జరిగితేనే స్పందిస్తారా.?



మణుగూరు నివాస్ న్యూస్ జూన్ 30

మణుగూరులో ప్రధాన రహదారిపై రోజురోజుకు ఆవులు అడ్డంగా తిరుగుతూ వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. హఠాత్తుగా రోడ్డుపైకి వచ్చేస్తున్న ఈ ఆవులు, ఇప్పటికే కొన్ని చిన్నపాటి ప్రమాదాలకు దారి తీశాయి. వర్షాకాలం నేపథ్యంలో రోడ్లు తడిసిపోవడం, వాహనాల బ్రేకింగ్ సమయానికి పనిచేయకపోవడం వంటివి గమనిస్తే... ఇవి మరింత ప్రమాదాలకు దారి తీయవచ్చని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఆవులకు యజమానులు ఎక్కడున్నారు? తమ పశువులను రోడ్డు మీద వదిలేసి పక్కన పెట్టే బాధ్యత లేకుండా వ్యవహరిస్తుండటం పట్ల స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఒక వాహనదారుడు మాటల్లో "మేము రోజూ పనికి వెళ్తున్న సమయంలో అడ్డుగా ఉన్న ఆవులను దాటి వెళ్ళడం చాలా ప్రమాదకరంగా ఉంది. కొన్నిసార్లు మోటార్సైకిళ్లను నిలిపేసి వెళ్తుంటాం, ఇదే సమయంలో వెనుక నుండి వేరే వాహనాలు వచ్చి ఢీకొట్టే పరిస్థితులు ఏర్పడుతున్నాయి," అంటూ పలువురు వాహనదారులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో మున్సిపల్ అధికారులు, ట్రాఫిక్ విభాగం చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. రోడ్డుపై పశువుల సంచారాన్ని నియంత్రించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, వాటి యజమానులపై జరిమానాలు విధించాలని వారు కోరుతున్నారు. అధికారులు స్పందించకపోతే, రాబోయే రోజుల్లో పెద్ద ప్రమాదాలు తప్పవంటున్నారు స్థానికులు.

# నగరంలో పర్యటించిన ఎంఎల్ఏ ఆదిరెడ్డి

నివాస్ న్యూస్ ప్రతినిధి



రాజమహేంద్రవరం : నగరంలోని పలు ప్రాంతాల్లో ఎంఎల్ఏ ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆదివారం పర్యటించారు. స్థానిక 37వ డివిజన్లో జరుగుతున్న అభివృద్ధి పనులు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులను పరిశీలించారు. అలాగే 10వ డివిజన్ పరిధిలోని తెలుకుల వాని చెరువు పార్కులో సందర్శకులకు ఇబ్బంది లేకుండా ఉండేందుకు రూ.10 లక్షలతో చేపట్టే విద్యుత్ ఏర్పాట్ల పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో అనవసరమైన పనులు కాకుండా ప్రజలకు ఏం అవసరమో ఆ అభివృద్ధి పనులు మాత్రమే చేస్తున్నామన్నారు. గత వైసిపి పాలనలో అరకొర పనులు, ప్రజలు ఇబ్బందిపడేలా అనాలోచిత పనులు కాకుండా పూర్తి ఆలోచనలు, పక్కా ప్రణాళికతో శాశ్వతంగా నిలిచిఉండేలా అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. 2027లో జరిగే పుష్కరాల నాటికి నగరం సర్వాంగ సుందరంగా ఉంటుందని, నగరంలో జరిగే పనులన్నీ కూడా పుష్కరాలకు ముందు%ొ% పుష్కరాల తరువాత అనే రీతిలో ఉంటాయన్నారు. ప్రజలు ఆహ్లాదకరంగా గడిపేందుకు, వ్యాయామాలు చేసుకునేందుకు నగరంలోని పార్కులను అభివృద్ధి చేస్తున్నామన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కక్ష పూరిత వైఖరి మానుకోవాలి..





వరంగల్ నివాస్ న్యూస్ ప్రతినిధి జూన్ 30 కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కక్ష పూరిత వైఖరి మానుకోవాలి.. అభివృద్ధి పై పరకాల ఎమ్మెల్యే దృష్టి సారించాలి 16వ డివిజన్ కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్ వరంగల్ మహానగర పాలక సంస్థ 16వ డివిజన్ లోని కీర్తినగర్ లో కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్ పర్యటించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వంలో పరకాల మాజీ శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి ప్రత్యేక చొరవతో కీర్తినగర్ కాలని అభివృధి కొరకు ఒక కోటి యాభై లక్షలు మరియు గరీబ్ నగర్ అభివృధి కొరకు ఒక కోటి నలభై లక్షల రూపాయల ప్రత్యేక నిధులతో రోడ్లు మరియు డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచడం కోసం కేటాయించి పనులు ప్రారంభించే సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది దాంతో టెండర్లు అయి పనులు ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్న రోడ్లను కేవలం బీ ఆర్ ఎస్ పార్టీ కార్పొరేటర్ ఉన్నారనే కక్ష పూరిత వైఖరితో కాంట్రాక్టరు ను ఇబ్బంది గురి చేస్తూ పనులు ప్రారంభించకుండా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అడ్డు పడుతున్నారు, పక్షపాత ధోరణి వీడి త్వరగా పనులు ప్రారంభించాలి, గత ఎమ్మెల్యే శంకుస్థాపన చేసిన పనులను తిరిగి మళ్లీ శంకుస్థాపన చేస్తానని ప్రస్తుత ఎమ్మెల్యే అనుకుంటే అందుకు కూడా సహకరిస్తామని,కేవలం ఎన్నిలప్పుడు మాత్రమే రాజకీయాలు చేయాలని ఇప్పుడు మాత్రం 16వ డివిజన్ అభివృద్ధి పై దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే కు హితవు పలికారు, మూడు కోట్ల రూపాయలతో శాంక్షన్ అయిన లిస్టేడియం పనులను కాంగ్రెస్ ప్రభుత్వం అర్ధాంతరంగా ఆపివేయడం జరిగింది, ఆ పనులను కూడా వెంటనే తిరిగి ప్రారంభించాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఇలాంటి కక్ష సాధింపు చర్యలు వీడి అభివృద్ధి పై దృష్టి సారించాలని కోరారు.. పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యేనీ సొంత పార్టీకి చెందిన తూర్పు నాయకుడు విమర్శిస్తే ఖండించలేని నాయకులు , మేము డివిజన్ అభివృధి మీద ప్రెస్ మీట్ పెడితే కౌంటర్ ప్రెస్ మీట్ లు పెడుతున్నారు.దీంతో నే అర్ధం అవుతుంది ఎమ్మెల్యే మీద మీకున్న ప్రేమ... డివిజన్ అభివృధి మీద మీకున్న చిత్త శుద్ధి.. ఈ కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్ డివిజన్ పార్టీ అధ్యక్షులు పోగుల సంజీవ, గ్రామపార్టీ అధ్యక్షుడు గోరుకంటి లక్ష్మణ్ రావు, ప్రధాన కార్యదర్శి మెండు కమలాకర్, మండల మహిళా అధ్యక్షురాలు కొండా రాధ,విజయ లక్ష్మీ,బీఆర్ఎస్ పార్టీ నాయకులు వెంకటేశ్వర్లు,బాబు రావు,సుబోధ చారి,చంద్ర శేఖర్,బొజ్జం.తిరువతి,వజినవల్లి.శ్రీను, చల్లా.కుమార్,సతీష్,కొత్తపల్లి. రాజు,దిలీప్, అశోక్, రామకృష్ణ,బొంత.రవి,ప్రశాంత్ మరియు స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అతనికి 25 ఏళ్ళు ఆమెకు 35 ఏళ్ళు

## ప్రియుడు పట్టించుకోవడం లేదని ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న వివాహిత

సూర్యాపేట జిల్లా నివాస్ న్యూస్ జూన్ 30



నేరేడుచర్ల మండలం బోడల దిన్న గ్రామానికి చెందిన వివాహిత అశ్విని(35) తన భర్త శ్రీనివాస్ రెడ్డి, కూతురుతో ఎల్బీనగర్ ప్రాంతంలో నివాసం ఉంటున్నారు అదే గ్రామానికి చెందిన కందుకూరు సురేష్ రెడ్డి (25) అనే యువకుడితో అశ్విని వివాహేతర సంబంధం పెట్టుకుంది.. ఈ క్రమంలో ఇరువురి మధ్య గొడవలు రావడంతో సురేష్ రెడ్డి, అశ్వినిని దూరం పెట్టాడు దీంతో మనస్థాపానికి గురైన అశ్విని వీడియో కాల్ చేసి నువ్వు రాకపోతే నేను ఆత్మహత్య చేసుకుంటానని సురేష్ రెడ్డిని బెదిరించింది.. నేను రాను అని చెప్పడంతో వీడియో కాల్లో చూపిస్తూ ఉరేసుకుంది వెంటనే ఆమె ఇంటికి వెల్లిన సురేష్ రెడ్డి కొన ఊపిరితో ఉన్న అశ్విని వెంటనే దగ్గరలో ఉన్న ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకువెళ్లాడు.. ఆమె పరిస్థితి విషమించడంతో గాంధీ ఆసుపత్రి తీసుకెళ్లగా, మూడు రోజుల పాటు చికిత్స పొందుతూ, నిన్న రాత్రి మృతి చెందింది అశ్విని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్లో సురేష్ రెడ్డిపై కేసు నమోదు అయింది.

# రియాక్టర్ బ్లాస్ట్ లో 12కి చేరిన మృతులు 26 మందికి గాయాలు

## వంద మీటర్ల దూరంలో ఎగిరి పడ్డ కార్మికులు
## కుప్పకూలిన అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్
## కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్
## సిగాచీ కెమికల్ పరిశ్రమలో ఘటన
## సీఎం రేవంత్, కేంద్ర మంత్రి బండి సంజయ్ దిగ్భ్రాంతి
## ఘటనా స్థలికి మంత్రులు వివేక్, దామోదర రాజనర్సింహ

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 30




పటాన్ చెరు/హైదరాబాద్: పాశమైలారంలోని సిగాచీ కెమికల్ పరిశ్రమలో రియాక్టర్ పేలి 8 మంది దుర్మరణం పాలయ్యారు. 26 మంది తీవ్రగాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఉదయం 9.00– 9.30 గంటల మధ్య ఈ ఘటన చోటు చేసుకుంది. స్పాట్ లో ఆరుగురు మృతి చెందారు. ఇద్దరు చికిత్స పొందుతూ కన్ను మూశారు. పేలుళ్ల ధాటికి అడ్మినిస్ట్రేషన్ భవనం కుప్ప కూలింది. ప్రమాదంలో చిక్కుకున్న కార్మికులను కాపాడేందుకు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. 8 ఫైర్ ఇంజిన్లు వచ్చి మంటలు ఆర్పేస్తున్నాయి. రసాయనాలు కాలిపోతుండటంతో ఆ ప్రాంతంలో దట్టమైన పొగలు అలుముకున్నాయి. ఈ ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో గాయపడ్డ వారికి మెరుగైన చికిత్సలు అందేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఐజీ సత్యనారాయణ ఘటనా స్థలానికి చేరుకొని రెస్క్యూను పర్యవేక్షిస్తున్నారు. గాయపడ్డ 26 మందిలో కొందరు సీరియస్ గా ఉన్నారని చెప్పారు. మొత్తం షిఫ్ట్ లో 150 మంది కార్మికులు ఉన్నట్టు చెబుతున్నారని వివరించారు. . రెండో బ్లాక్ ను ఓపెన్ చేస్తున్నామని, అందులో ఎవరైనా ఉన్నారా..? అనేది చూడాలని ఐజీ తెలిపారు. సంఘటన స్థలానికి ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చేరుకున్నారు. పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కార్మికశాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి సంఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కార్మికులకు మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు స్పష్టం చేశారు.

మృతుల సంఖ్య పెరిగే అవకాశం

సిగాచీ కెమికల్ ఫ్యాక్టరీ రియాక్టర్ పేలిన ఘటనలో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ఐజీ సత్యనారాయణ కథనం ప్రకారం ఇప్పటి వరకు ఆరుగురు చనిపోయారు. మరో 26 మందిగాయపడ్డారు. వారిలో చాలా మంది పరిస్థితి ఆందోళన కరంగా ఉందని తెలుస్తోంది. మొత్తం షిఫ్ట్ లో 150 కార్మికులు పనిచేస్తున్నారని చెబుతున్నారు.

వారిలో 32 మందికి సంబంధించిన వివరాలు మాత్రమే బయటికి వచ్చాయి. మిగతా 118 మంది తప్పించుకున్నారా..? లేక రెండో బ్లాక్ లో ఉన్నారా.? అనేది తెలియాల్సి ఉంది. అడ్మిన్ బ్లా క్ పూర్తిగా కుప్పకూలడం, రసాయన పదార్థాలు దగ్ధమవుతుండటంతో ఘాటైన వాసనలు, దట్టమైన పొగలతో ఆ ప్రాంతంలో ఇబ్బందికర పరిస్థితి నెలకొంది. స్థానికులు కూడా ఇబ్బంది పడుతున్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: జిల్లా ఉమ్మడి పరీక్షల విభాగం నిర్మాణం చేపట్టాలి.

### జిల్లా సైన్స్ అధికారి పోస్ట్ భర్తీ చేయాలి: డిఇఓ కు టి ఎస్ యు టి ఎఫ్ జిల్లా కమిటీ ప్రాతినిధ్యం.



**నివాస్ న్యూస్ కొత్తగూడెం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖలో 2025 26 సంవత్సరానికి గాను జిల్లా ఉమ్మడి పరీక్షల విభాగంను నిర్మాణం చేయాలని అదే విధంగా జిల్లా సైన్స్ అధికారి పదవి విరమణ చెందినందున వారి స్థానంలో కొత్తగా నిబంధనల ప్రకారం సీనియారిటీ అనుసరించి జిల్లా సైన్స్ అధికారి పోస్టును భర్తీ చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శాఖ తరపున జిల్లా డిఇఓ ఎం. వెంకటేశ్వర చారి కు ప్రాతినిధ్యం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బి రాజు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు,జిల్లా ఉపాధ్యక్షులు ఎం రాజయ్య, జిల్లా కార్యదర్శిలు డి. తావూరియా,ఎస్.కే.పాషా తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రోత్సాహాలు: ఎంఇఓ డాక్టర్ ప్రభు దయాల్




**నివాస్ న్యూస్ కొత్తగూడెం**


కొత్తగూడెం మండలంలో గల స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో విద్యార్థుల నమోదు తదితర ప్రభుత్వ విద్యా కార్యక్రమాల అమలులో ప్రత్యేక చొరవను చూపుతున్న ప్రభుత్వ పాఠశాలలను, విద్యార్థులను ప్రోత్సహించేలా నేడు ఆయా పాఠశాలలకు చిన్నారుల లైబ్రరీ పుస్తకాలు, రాత పుస్తకాలు, నూతన వస్త్రాలను కొత్తగూడెం ఎంఈఓ డాక్టర్ ప్రభుదయాల్ నేడు బహుకరించారు. పాఠశాలల్లో విద్యార్థులే కీలకం కావున ప్రభుత్వం సూచించే ప్రతి విద్యా కార్యక్రమాన్ని విధిగా అమలు చేయాలన్నారు. నేటి బాలురే రేపటి పౌరులు కావున చక్కని విద్యా విలువలతో విద్యనందిస్తూ ఉత్తమ పౌరులను సమాజానికి అందించేలా కృషి చేయాలన్నారు. ప్రతి విద్యార్థి విఐపి కావున ప్రత్యేక శ్రద్ధ వారిపై చూపాలన్నారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్ఎం లు, ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు.

## న్యూస్ రీడర్ స్వేచ్ఛ ఆత్మహత్య కేసు తెరపైకి పూర్ణచందర్ భార్య

### తన భర్త అమాయకుడు అన్న పూర్ణచందర్ భార్య స్వప్న స్వేచ్ఛ తనను, తన భర్తను వేధించిందని ఆరోపణ

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 30**

పూర్ణచందర్ ను బ్లాక్ మెయిల్ చేసిందని వెల్లడి తెలుగు న్యూస్ యాంకర్ స్వేచ్ఛ ఆత్మహత్య కేసు ఊహించని మలుపు తీసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న పూర్ణచందర్ భార్య స్వప్న తాజాగా తెరపైకి వచ్చి సంచలన ఆరోపణలు చేశారు. తన భర్త అమాయకుడని, అసలు బాధితురాలు తనేనంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు ఈ కేసుకు కొత్త కోణాన్ని తెరపైకి తెచ్చాయి. వివరాల్లోకి వెళితే, స్వేచ్ఛ ఆత్మహత్య కేసులో నిందితుడిగా ఉన్న పూర్ణచందర్‌ను వెనకేసుకొస్తూ ఆయన భార్య స్వప్న మాట్లాడారు. తన భర్త ద్వారానే స్వేచ్ఛ తనకు పరిచయమైందని, అయితే వారిద్దరి మధ్య ఉన్న సంబంధం గురించి తనకు మొదట తెలియదని ఆమె వివరించారు. వారి వ్యవహారం తెలిసిన తర్వాత తాను పూర్ణచందర్‌ను వదిలేశానని స్పష్టం చేశారు. అంతేకాకుండా, స్వేచ్ఛ తనను మానసికంగా తీవ్రంగా వేధించిందని స్వప్న ఆరోపించారు. పూర్ణచందర్‌ను స్వేచ్ఛ బ్లాక్‌మెయిల్ చేసిందని,



తన పిల్లలను కూడా "అమ్మా" అని పిలవాలంటూ భయపెట్టిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. స్వేచ్ఛ కూతురు అరణ్య తన భర్తపై చేస్తున్న ఆరోపణల్లో నిజం లేదని స్వప్న కొట్టిపారేశారు. పూర్ణచందర్.. అరణ్యను సొంత కూతురిలాగే చూసుకున్నాడని ఆమె తెలిపారు. "నా భర్త చాలా అమాయకుడు, ఆయన నిర్దోషి. స్వేచ్ఛే ఆయన్ను, నన్ను మానసికంగా హింసించింది," అని స్వప్న చెప్పుకొచ్చారు. నిందితుడి భార్యే స్వయంగా రంగంలోకి దిగి, మృతురాలిపైనే ఆరోపణలు చేయడంతో ఈ కేసు దర్యాప్తులో ఈ వ్యాఖ్యలు కీలకంగా మారే అవకాశం ఉంది.

## 35 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**ములుగు జిల్లా జూన్ 30 నివాస్. న్యూస్**

ములుగు జిల్లా జూన్ 30 తేదీన 35 సంవత్సరాల తర్వాత తాడ్వాయి ఆశ్రమ పాఠశాలలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు అందరము కలుసుకొని ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అందరం కలిసి 35 సంవత్సరాల తర్వాత అందరం కలుసుకోవడం మాకు చాలా ఆనందకరంగా ఉల్లాసంగా ఉత్సాహంగా మాట్లాడుకుంటూ ఒకరి గురించి ఒకరు తెలుసుకోవడం పరిచయ కార్యక్రమం అయిన తర్వాత మాకు చదువు చెప్పిన గురువులను శాలువాతో బొకేలతో సన్మానించుకోవడం జరిగినది ఈ కార్యక్రమంలో భూక్య శ్రావణ్ కుమార్ . యాదవ రెడ్డి తిరుపతి నాయక్. సురేష్. ధనుంజయ్ కమల ఉమా చారి. ముత్తయ్య తదితరులు పాల్గొని మిత్రులు అందరితో కలిసి ఈ ప్రోగ్రాంను నిర్వహించడం జరిగింది సహకరించిన మిత్రులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకున్న కమిటీ మెంబర్

## పసుపులేటి బ్రహ్మయ్య సేవలు మరువలేనివి.. శంకరయ్య



**నివాస్ న్యూస్ జూన్ 30 నివాస్ న్యూస్ ప్రతినిధి:-**

రాజంపేట నియోజకవర్గం పెనగలూరు మండలం ధమానచర్ల లో సోమశెట్టి శంకరయ్య మాట్లాడుతూ మాజీ మంత్రి స్వర్గీయ పసుపులేటి బ్రహ్మయ్య సేవలు మరువలేనివి అని రాజంపేట నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్లు నీటి వసతులు స్కూల్ వసతులు పేదలకు వేలాది మందికి ఇళ్ల స్థలాలు పంపిణీ చేసిన ఘనత బ్రహ్మయ్యకే దక్కుతుందని ఆయన అన్నారు. వైద్యరంగంలో ప్రభుత్వ వైద్యశాల ఏర్పాటు చేసి ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన పసుపులేటి బ్రహ్మయ్య లాగా ఇప్పటి నాయకులు కూడా నియోజకవర్గాన్ని అభివృద్ధి దశలో నడిపించాలని శంకరయ్య అన్నారు. వాళ్ల వారసులు ముందుకు వచ్చి నియోజకవర్గ అభివృద్ధి దిశగా అడుగులు వేయాలని ఆయన కోరారు. ఒకప్పుడు నడవలేని స్థితిలో ఉన్న మా గ్రామ రోడ్డు ఇప్పటికి చెక్కుచెదరకుండా ఉందంటే కారణం మాజీ మంత్రి స్వర్గీయ పసుపులేటి బ్రహ్మయ్య అని ఆయన గుర్తు చేసుకున్నాడు.

## ఏప్రిల్1, 2026 నుంచి ప్రారంభం కానున్న జనాభా గణన ముందుగా ఇళ్ల లెక్కింపుతో షురూ

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 30**

దేశవ్యాప్తంగా 'జనాభా లెక్కింపు"పై కేంద్రం చర్యల్ని వేగవంతం చేసింది. తొలి దశలో దేశవ్యాప్తంగా ఉన్న ఇళ్లను లెక్కించి, జాబితా చేయనున్నారు. ఈ గృహాల గణన ఏప్రిల్ 1, 2026 నుంచి ప్రారంభమవుతుందని, ఇది జనాభా లెక్కింపు మొదటి దశ ప్రారంభాన్ని సూచిస్తుందని భారత రిజిస్ట్రార్ జనరల్ తెలిపారు. ఈ మేరకు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రధాన కార్యదర్శులకు జనాభా లెక్కల కమిషనర్, రిజిస్ట్రార్ జనరల్ మృత్యుంజయ్ కుమార్ నారాయణ్ లేఖ రాశారు. దీంట్లో గృహాల జాబితా కార్యకలాపాలు, గృహాల గణన ఏప్రిల్ 1, 2026 నుంచి ప్రారంభమవుతుందని చెప్పారు. దీనికి ముందు పర్యవేక్షకులు, ఎన్యూమిరేటర్స్ నియామకం జరగనుంది. రాష్ట్రాలు, జిల్లా పరిపాలన సహకారంతో వీరికి పని విభజన జరుగుతుందని లేఖలో పేర్కొన్నారు. జనాభా లెక్కింపు రెండు దశలుగా జరగనుంది. మొదటి దశలో గృహాల జాబితా ఆపరేషన్(%నూా%), ప్రతీ ఇంటి పరిస్థితులు, ఆస్తులు, సౌకర్యాల వంటి వివరాలను సేకరిస్తారు. తర్వాత రెండో దశలో ప్రతి ఇంటిలోని ప్రతి వ్యక్తి యొక్క జనాభా, సామాజిక-ఆర్థిక, సాంస్కృతిక మరియు ఇతర వివరాలను సేకరించనున్నారు, ఇది ఫిబ్రవరి 1, 2027న జరగాల్సి ఉందని లేఖలో పేర్కొన్నారు. జనాభా గణనలో, కుల గణన కూడా జరుగుతుందని ప్రభుత్వ ప్రకటన తెలిపింది. జనాభా గణన కార్యకలాపాల కోసం, 34 లక్షలకు పైగా గణనదారులు మరియు పర్యవేక్షకులు మరియు సుమారు 1.3 లక్షల జనాభా గణన కార్యకర్తలను నియమించనున్నారు. ఇది 16వ జనాభా



గణన అవుతుంది. స్వాతంత్ర్యం తర్వాత ఇది 8వది. రాబోయే జనాభా గణనను మొబైల్ అప్లికేషన్‌లను ఉపయోగించి డిజిటల్ మార్గాల ద్వారా నిర్వహిస్తారు. స్వీయ గణనను కూడా ప్రజలకు అందుబాటులో ఉంచుతారు.ల రిజిస్ట్రార్ జనరల్, జనాభా గణన కమిషనర్ కార్యాలయం ప్రజలను అడగడానికి దాదాపు 3 డజన్ల ప్రశ్నల్ని సిద్ధం చేసింది. ఈ సర్వేలో గృహాలను ఫోన్లు, ఇంటర్నెట్, వాహనాలు (సైకిల్, స్కూటర్, మోటార్ సైకిల్, కారు, జీప్, వ్యాన్), ఉపకరణాలు (రేడియో, టీవీ, ట్రాన్సిస్టర్) వంటి వాటి గురించి అడుగుతారు. తాగు నీరు, లైటింగ్, మరుగుదొడ్లు, మురుగునీటి సౌకర్యాలు, వంటగది, ఎల్పీజీ కనెక్షన్ గురించి అడుగుతారు. ఇంటి ఫ్లోర్, పైకప్పుకు ఉపయోగించిన పదార్థాలు, దాని పరిస్థితి, నివాసితుల సంఖ్య, గదుల సంఖ్య, వివాహ స్థితి, ఇంటి యజమాని స్త్రీ నా లేదా ఎస్సీ, ఎస్టీకి చెందిన వారా..? అనే అదనపు ప్రశ్నలు ఉంటాయి.

## గ్రేటర్ మున్సిపాలిటీ కమిషనర్ కి సైడ్ డ్రైనేజీ స్ట్రీట్ గురించి విన్నపం



**హనుమకొండ జిల్లా జూన్ 30 నివాస్ న్యూస్ ప్రతినిధి:-**

హనుమకొండ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ కు 100 ఫీట్ రోడ్ సైడ్ డ్రైనేజీ స్ట్రీట్ లైట్స్ విరిగిపోయిన కరెంటు పోన్స్ సైడ్ కాలువలు హౌస్ నెంబర్స్ ఇంజనీరింగ్ కాలనీలో సైడ్ డ్రైనేజ్ మరుగుదొడ్లు సమస్యలన్నీ పరిష్కారం చేయాలని కమిషనర్ కి విజ్ఞప్తి చేయడం జరిగింది కమిషనర్ స్పందిస్తూ సెంట్రల్ లైటింగ్ సిస్టం 100 ఫీట్ రోడ్ సైడ్ డ్రైనేజీ వెంటనే సాంక్షన్ చేయిస్తానని హామీ ఇచ్చినందుకు ధన్యవాదాలు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వి వీరన్న సమ్మెట్కనర్ కాలనీ నాయకులు కె విరాట్ ప్రసాద్ వెంకన్న చారి సోమయ్య తదితరులు పాల్గొన్నారు...

## పుట్టిన రోజు పెళ్లి రోజున మొక్కలు నాటండి: ప్రకృతి ప్రేమికుడు బాలు నాయక్

### ధన్యవాదాలు తెలిపిన గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్యామ్ కుమార్



**నివాస్ న్యూస్ పాల్వంచ**

బొకేలు వద్దు మొక్కలే ముద్దు అనే నినాదంతో మొక్కలతో శుభాకాంక్షలు తెలుపుతూ విరివిగా మొక్కలు నాటుతున్న ప్రకృతి ప్రేమికుడు యంగ్ ఇండియన్ సేవా పురస్కార అవార్డు గ్రహీత ఆంగ్ల ఉపాధ్యాయులు మాలోత్ బాలు నాయక్ సోమవారం నాడు గురుకుల పాఠశాల కిన్నెరసాని ప్రిన్సిపాల్ శ్యామ్ కుమార్ కు మొక్కలను బహుమతిగా అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో పచ్చని వాతావరణం కోసం మొక్కలు ఏర్పాటు చేయాలని, ఉచితంగా మొక్కలు అందిస్తామని ప్రకృతి ప్రేమికుడు బాలు నాయక్ హామీ ఇచ్చారు.ప్రతి ఒక్కరూ.. శుభకార్యాల్లో, మంచి సందర్భంలో ఓ మొక్కను నాటాలని కోరారు.

## వాహనాలపై నకిలీ స్టిక్కర్లు ఉంటే చర్యలు తప్పవు వాహనాల తనిఖీలలో సత్యవేడు ఎస్సై రామస్వామి

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

సత్యవేడు : వాహనదారులు వారి వాహనాలపై నకిలీ స్టిక్కర్లు ఉన్నట్లయితే చట్టప్రకారం చర్యలు తప్పవని తిరుపతి జిల్లా సత్యవేడు ఎస్ఐ రామస్వామి హెచ్చరించారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు స్థానిక సీఐ మురళినాయుడు సూచనల మేరకు పోలీసులు నకిలీ స్టిక్కర్లపై కొరడా ఝులిపించారు. ఇందులో భాగంగా సోమవారం సత్యవేడు పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద పలు వాహనాలను ఎస్ఐ రామస్వామి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో పలు వాహనాలపై ఉన్న నకిలీ స్టిక్కర్లను పోలీసులు తొలగించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రామస్వామి మాట్లాడుతూ పోలీస్, ప్రెస్,రెవెన్యూ,అటవీ తదితర శాఖలకు



సంబంధించి వారు కాకుండా ఇతరులు వారి వాహనాలపై అనధికారికంగా స్టిక్కర్లు వేసుకుంటే చర్యలు ఉంటాయన్నారు.కేవలం ఆయా శాఖలకు సంబంధించిన ఉద్యోగులు మాత్రమే వారు వినియోగిస్తున్న వాహనాలపై స్టిక్కర్లు వేసుకోవచ్చు అని అన్నారు. అలాగే పాత్రికేయులుగా పని చేయని వారు వారి వాహనాలపై ప్రెస్ స్టిక్కర్లను వేసుకోకూడదు అన్నారు.తదనంతరం వాహనాల రికార్డులు కూడా పరిశీలించి కొందరికి జరిమానా విధించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో పోలీసులు ఈశ్వర్ రెడ్డి,భాస్కర్, గురవయ్య తదితరులు ఉన్నారు.

## జులై 8 కంటే ముందే భారత్-అమెరికా ట్రేడ్ డీల్‌పై ప్రకటన



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 30**

భారత్-అమెరికాల మధ్య వాణిజ్యఒప్పందంపై చర్చలు జోరుగా జరుగుతున్నాయి. దీనికి సంబంధించి కీలక ప్రకటన జులై 8 కంటే ముందే వెలువడవచ్చని అధికారిక వర్గాలు చెబుతున్నాయి.

## మంచి వ్యక్తులను కోల్పోవడం బాధాకరం

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

కొత్తపేట, ఆలమూరు : ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న ఎస్ఐ అశోక్, కానిస్టేబుల్ జీవన్‌లు మృతి చెందడం బాధాకరమని ఎంఎల్ఎ బండారు సత్యానందరావు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఎస్ఐ అశోక్ స్వగ్రామైన నరసాపురం వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను ఎంఎల్ఎ పరామర్శించారు. అశోక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా కానిస్టేబుల్ జీవన్ కుటుంబ సభ్యులను ఆలమూరులో పరామర్శించి ధైర్యం చెప్పారు. ఇరువురు మంచి వ్యక్తులని, పోలీస్ శాఖలో వారు చేసిన సేవలను కొనియాడారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు.

## అర్జీలకు శాశ్వత పరిష్కారం: కలెక్టర్

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

అమలాపురం : పిజిఆర్ఎస్‌కు వచ్చిన అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన పిజిఆర్ఎస్‌లో ప్రజల నుంచి అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సోమవారం పిజిఆర్ఎస్‌లో వచ్చే అర్జీలను సంబంధిత జిల్లా అధికారులకు అదే రోజు అందించాలని అన్నారు. గడువు లోపల ప్రతి అర్జీకి నాణ్యతతో పరిష్కారాన్ని చూపాలన్నారు. వివిధ సంక్షేమ పథకాలు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, సామాజిక భద్రతా పింఛన్లు, అందరికీ ఇల్లు ఇళ్ల స్థలాలు, ఇండ్ల మంజూరు, రెవెన్యూ సర్వే అంశాలపై అర్జీలు అందాయన్నారు గడువు దాటిన అర్జీలు లేకుండా, ఒకసారి అందిన అర్జీ మరల మరలా అదే అంశంపై పునరావృతం కాకుండా అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు అర్జీలు సత్వర పరిష్కారానికై



ఎప్పటికప్పుడు క్రియాత్మకంగా స్పందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నిషాంతి, డిఆర్ఓ రాజకుమారి, డ్వామా పీడీ మధుసూదన్, ఎస్‌డిసి కృష్ణమూర్తి, డిఎల్‌డిఓ రవీంద్ర, డిసిహెచ్ఎస్ కార్తీక్, డిపిఓ శాంతలక్ష్మి, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీ రాజ్ శాఖల ఎస్ఇలు కృష్ణారెడ్డి, పి.రామకృష్ణారెడ్డి, డిఎస్ఓ ఉదయభాస్కర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# “మంగపేట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల తరలింపు..!

## ఇది దళిత విద్యార్థుల కలలపై దాడి..! చుంచు కుమార్ ప్రజా ధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు

**నివాస్ న్యూస్ హైదరాబాద్ ప్రతినిధి జూన్ 30:**

మంగపేట గురుకులాన్ని మల్లంపల్లి అడవిలోకి తరలించిన ఘటనపై ప్రజా ఆవేదన, విద్యా హక్కులపై ముసుగు దాడి అని ప్రజాధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు చుంచు కుమార్ గళమెత్తింది.

తెలంగాణలో దశాబ్దాలుగా దళిత బాలుర విద్యారంగంలో వెలుగులు నింపిన మంగపేట సంక్షేమ గురుకుల పాఠశాల – ఇప్పుడు అంధకారపు మంగపేట అడవిలోకి తరలించబడి, విద్యార్థుల ఆశలను గాలికి వదిలేశారు . ప్రజాస్వామ్యంలో పుట్టిన ప్రతి చిన్నారి చదువుకి హక్కుదారు. కానీ ఈ తరలింపు మాత్రం విద్యా హక్కును మంగపేట అడవిలో వదిలేస్తూ, ప్రభుత్వ నిర్వాకాన్ని నిగ్రహించలేని స్థాయికి నడిపించింది.

చదువుకి వేదిక కాదు – ఇది శిక్షాస్థలమా..?
మల్లంపల్లి అద్దె భవనం – విద్యార్థుల భయం ఘోషించే స్థలం:
భద్రత లేని అడవి ప్రాంతం
పాములు, తేళ్ల బెడద
బస్సు, రహదారి, నీటి వసతుల లేమి
చిన్న గదులు, విద్యావాతావరణం శూన్యం
“మా పిల్లల చదువు కోసం పంపాం, కానీ వారు భయంతో జీవిస్తున్నారేంటి?”
ఒక తల్లిదండ్రి గుండెవేదన
తప్పుడు నివేదికలు – విద్యార్థుల భవిష్యత్తుపై కుట్ర..!

అన్ని వసతులు ఉన్న మంగపేట గురుకుల పాఠశాల లో “లోపాలున్నాయి” అనే తప్పుడు నివేదికను కొందరు ఉపాధ్యాయులు కలెక్టర్‌కు సమర్పించి, విద్యార్థుల భవిష్యత్తును అటకెక్కించారు. ఈ నివేదిక ఆధారంగా పాఠశాలను అడవిలోకి తరలించిన నిర్ణయం పూర్తిగా చట్టవ్యతిరేకం, మానవతా విరుద్ధం, విద్యా హక్కులపై నేరపూరిత దాడిగా ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

“ఉపాధ్యాయుల ప్రయాణ సౌలభ్యం కోసం విద్యార్థుల భద్రత,
విద్యాభివృద్ధిని తాకట్టు పెట్టడమేనా?”
ప్రజాధర్మ పార్టీ అధ్యక్షుడు చుంచు కుమార్ గళమెత్తారు:
“పాఠశాల తరలింపు అనైతికం. ఇది దళిత విద్యార్థుల చదువుపై
చెరగని మచ్చ.
దళిత విద్యార్థుల కలలను నాశనం చేసే ఈ చర్యను తక్షణమే వెనక్కి తీసుకోవాలి.
తప్పుడు నివేదిక ఇచ్చిన అధికారులపై విచారణ జరిపి, పాఠశాలను
మంగపేటకు తిరిగి తరలించాలి.
ప్రజాధర్మ పార్టీ దీనిపై న్యాయ పోరాటం చేస్తోంది. ఉద్యమం
వెనుకాడదు – విద్యార్థుల భవిష్యత్తు కోసం ఇది సడలని గళం అవుతుంది!”
తాత్కాలిక తరలింపు అనే ముసుగులో శాశ్వత అన్యాయం..!
పాలకులు చెప్పే “ఇది తాత్కాలిక చర్య” అనే మాటలు –
నిజంగా పిల్లల భవిష్యత్తును శాశ్వతంగా చీకటిలోకి నెట్టిన మాటలు.



ఇది కేవలం గదుల సమస్య కాదు
ఇది దళిత విద్యార్థుల చదువుపై కుట్ర, వంచన, విచక్షణలేని శాసనం.
ప్రజల డిమాండ్లు ၊ అధికారుల అలసత్వం :
మంగపేట స్కూల్‌ను తక్షణమే తిరిగి పునరుద్ధరించాలి
మల్లంపల్లి అద్దె భవనాన్ని పూర్తిగా ఖాళీ చేయాలి
తప్పుడు నివేదిక ఇచ్చిన వారిపై కఠిన విచారణ జరగాలి
విద్యార్థుల భద్రతపై కలెక్టర్, అధికారులు సమాధానం చెప్పాలి
ఇది వార్త కాదు ၊ ఇది ఉద్యమాన్ని రగిలించే నినాదం!

ప్రతికూల ప్రదేశం అడవిలో స్థానం లేదు ၊ భద్రతతో కూడిన అభివృద్ధి వేదిక కావాలి

రాజ్యాంగ హక్కులను తుంచే పాలనా తప్పిదాలు ఇక మౌనంగా విడిచిపెట్టలేం
విద్యార్థుల కన్నీళ్ల వెనుక నిలబడే ప్రజాశక్తే న్యాయం తెస్తుంది
“మంగపేట స్కూల్ తరలింపు – దళిత విద్యార్థుల చదువుపై చెరగని మచ్చ!”
“ఇది పిల్లల సమస్య కాదు – మన సమాజ హృదయాన్ని చీల్చే సత్యం!”

ఈ కథనాన్ని ప్రభుత్వం, ప్రజలు, విద్యా ఉద్యమకారులు, హక్కుల సంఘాలు పరిగణనలోకి తీసుకోవాలి.

ఇది శబ్దం కాదు – ఇది దళిత విద్యార్థుల నిగ్రహ పగలగొట్టే పిలుపు!
చదవండి – పంచండి – పోరాడండి..!

# శైలు – కలియుగపు కనుల దీపం

## (బ్రహ్మ రాసిన బంగారు గీతం)

**నివాస్ న్యూస్ హైదరాబాద్ ప్రతినిధి జూన్ 30:**


పుట్టినదంతా పల్లెలో కానీ చూపెందుకో లోకానికీ,
మాట అడవి తాటి మాదిరిగా ఎండలోనూ నీడిచే నీడగానే!
బాల్యాన పంచిందే బలం బలవంతుల మధ్య బతికిన జీవగమ్యం,
బాహ్య శోభ కాదేమోయ్ లోపల వెలిగిన జ్వాలకే నయమయ్యే!
తలపుల మాటలు తేటగా తల్లితండ్రికి తలచే గౌరవంగా,
తీర్పు చెప్పిన తీరే సత్యం తడిచిన కన్నీటికి తుడిపాటి తత్వంగా!
ఓదార్చినోత్తమ పదాల జాబిలి రాత్రివేళ గొంతుకగా మారె,
తన చూపే చెలమై చీకటి గుండెల్లో జ్యోతి వెలిగె!
వేమన మాటల్లో నిన్ను చూస్తాం వేదసూత్రాల ముద్దు మనిషివి,
శ్రీశ్రీ తీయని శైలిలో నేస్తాల బాధకు నిన్ను చెప్పేవాళ్ళం!
పదును కాదు నీ పదాలు పల్లె ప్రేమతో ముడిపడిన ఊపిరిలా,
కష్టాన్ని ఒడిసి పట్టిన – జన గుండెలో నీవు నిలిచిన దేవతలా!
పుట్టిన రోజు కాదిరా ఇది జనగమనంలో మరో దిక్సూచి,
శైలమ్మ నడకే ఉద్యమానికి నడకతాళం,
అనుభవాల చుట్టాలపై నీవు రాసిన శక్తిగీతం,
చూపెడితేనే ఆశ వెదజల్లే నీ చూపు ఓ ఆశారేక!
పాదాలు సాగే దారే మార్గదర్శనం,
నీ మాటలు మందువోల్లే మారే దిక్కు,
అమ్మ శైలు జన్మదినం అంటే అభాగ్యులకో వెలుగురేఖ,
నీడలో నిలిచిన ప్రతి నీతి నీ మాటకే నమస్కారం!
పవిత్రమైన జీవిత గమనానికి పుట్టిన రోజు సందర్భం,
నాయకురాలు కాదు నీవు ఓ నిస్వార్థ తల్లి శక్తి,
మాటల తూటాలకే కాదు – ప్రేమల జల్లు కురిపించిన మేఘం నీవు,
మరచిపోలేను ప్రజలు ၊ ఎందుకంటే నీవు చరిత్రను తిరగరాసే గిరిజన తల్లి!
శుభాకాంక్షలు శైలుకి!
మీ పయనం – ప్రతి బతుకుకీ బలం కావాలి,
మీ తత్త్వం – తలరాతలు మార్చే జ్వాల కావాలి,
మీ పుట్టిన రోజు – పోరాట గీతంగా ప్రజల గుండెల్లో మోగాలి!
ఇది కవిత కాదు
ఇది తెలంగాణ పల్లెల్లో పుట్టిన “ప్రేమల ఉద్యమదారురాలి గీతం”
నివ్వెళ్లని మాటల్లో వెలిగిన
జనజీవితపు సజీవమైన శైలిపద్యం!



# వంటగది నిర్మాణం అభినందనీయం

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

మార్కాపురం : సొంత నిధులతో ఉపాధ్యాయుడు పాఠశాలలో వంటగది నిర్మించడం అభినందనీయమని నియోజకవర్గ టిడిపి ముఖ్య నాయకుడు కందుల రామిరెడ్డి అన్నారు. మండలంలోని బోడపాడు ఎంపీపీ పాఠశాలలో ఉపాధ్యాయుడు శ్రీనివాసులు సొంత నిధులతో నిర్మించిన వంటగదిని సోమవారం నియోజకవర్గ టిడిపి నాయకులు కందుల రామిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాకబ్, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, రవి, సురేఖ, బోడపాడు గ్రామ టిడిపి నాయకులు బొగ్గు శేఖర్‌రెడ్డి, గొలమారు మహేశ్వర్ రెడ్డి, టిడిపి నాయకులు మాలపాటి వెంకటరెడ్డి, గ్రామ టిడిపి నాయకులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కందుల రామిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించడం ఎంతో ఆనంద దాయకమని తెలిపారు. మార్కాపురం పరిసర ప్రాంతాలలోనే బోడపాడు ఎంపీపీ పాఠశాలకు ప్రత్యేకత ఉందని, ఆ ప్రత్యేకత ఉపాధ్యాయులు శ్రీను ద్వారా వచ్చిందని తెలిపారు. పాఠశాల, విద్యార్థుల అభివృద్ధి కోసం తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులు విలువలతో కూడిన విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు. పాఠశాలలో విద్యార్థులకు వడ్డిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో విద్యార్థులకు నాణ్యమైన శుచి,



రుచికరమైన, భోజనాన్ని అందిస్తుందని తెలిపారు. ఉపాధ్యాయులు సురేఖ, టిడిపి నాయకులు గాయం వెంకట నారాయణరెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు డీలర్ గంగిరెడ్డి రామకృష్ణారెడ్డి, పోతిరెడ్డి సుబ్బారెడ్డి, సాదుల శేఖర్, చైతన్యరెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా నాయీ బ్రాహ్మణ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం

**-సమాజానికి నాయీ బ్రాహ్మణులు చేస్తున్న సేవలు మరువలేనివి**
**-యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షులు కూన వేణుగోపాలకృష్ణ**

**సంగారెడ్డి: జూన్ 30 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

సమాజ ప్రగతిలో తొలి ఆయుర్వేద వైద్యులుగా, మంగళ వాయిద్య కళాకారులుగా, క్షురక వృత్తి దారులుగా, ఉద్యోగస్తులుగా, సమున్నతంగా సేవలు అందించిన నాయీ బ్రాహ్మణులకు ఈ సమాజం ఎప్పటికీ రుణపడి ఉంటుందని యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షులు కూన వేణు గోపాలకృష్ణ పేర్కొన్నారు. ఆదివారం సంగారెడ్డి పట్టణంలోని భారతీయ విద్యా మందిర్ స్కూల్లో నాయి బ్రాహ్మణ ఉద్యోగ సంఘం నాయకులు సుకుమార్ అధ్యక్షతన నిర్వహించిన నాయీ బ్రాహ్మణ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూన వేణు గోపాలకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రాచీన కాలం నుండి అందరికీ ఆరోగ్యం సౌందర్యాన్ని అందించిన ఘనత నాయి బ్రాహ్మణులకు చెందుతుందని గుర్తు చేశారు. నాయి బ్రాహ్మణులు సంఘటితమై ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రతి పని నాయి బ్రాహ్మణుల చేతుల మీదుగా నిర్వహించడం మంగళకరమని గుర్తు చేశారు. అనంతరం నాయి బ్రాహ్మణ ఉద్యోగుల సంఘం నాయకులు మాట్లాడుతూ.. సమాజంలో విషయ పరిజ్ఞానం కలిగిన వాడు నాయి బ్రాహ్మణుడని అన్నారు. ప్రతి గ్రామంలో నాయి



బ్రాహ్మణులు ఉన్నప్పటికీ సరైన గుర్తింపుకు నోచుకోవడం లేదన్నారు. క్షౌరవృత్తిని చేస్తూ ఎన్నో అవమానకర సంఘటనలకు గురవుతున్నారని తెలిపారు. నాయి బ్రాహ్మణులు ఎదుగుదలకు ఉన్నత చదువులు బంగారు బాట వేస్తాయన్నారు. బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరిఠాకూర్ ను ఆదర్శంగా తీసుకొని స్థానికంగా నాయి బ్రాహ్మణులు రాజకీయంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ ఉద్యోగ సంఘం నాయకులు నాగభూషణం, దత్తాత్రి, సత్యం, రాజరాం, కిరణ్, నర్సింలు, రామ్ కిషన్, నాయి బ్రాహ్మణ సేవా సంఘం పట్టణ అధ్యక్షులు మాణిక్ ప్రభు, వర్కింగ్ ప్రెసిడెంట్ సాయినాథ్, కార్యదర్శి శ్రీశైలం, యువత కార్యదర్శి రాము ఉపాధ్యక్షులు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# మండల తాసిల్దార్ కార్యాలయంలో ఫార్మ్ సెవెన్ రిజిస్టర్ మాయం చేస్తున్న రెవెన్యూ అధికారులు

**మంచిర్యాల జిల్లా నివాస్ న్యూస్ జూన్ 30**

మంచిర్యాల జిల్లాలోని భీమిని మండలంలోని తాహసిల్దార్ ఆఫీస్ లో ఫామ్ సెవెన్ రిజిస్టర్లను మాయం చేస్తున్న భీమిని మండలంలోని రెవెన్యూ అధికారులు వాళ్లు ఆ ఆఫీసులో ఆడిందే ఆట పాడిందె పాట అంటున్న కోట రాజేష్ మంచిర్యాల జిల్లాలోని భీమిని మండలంలోని రెవెన్యూ ఆఫీసులో భూ బాధితులను భయ్యా భ్రాంతులకు గురి చేసే అధికారులు ఉన్నారుఅట మంచిర్యాల జిల్లాలోని భీమిని మండలంలోని ఆ.ఫీసులో ఒక సంవత్సరం కిందట కోట రాజేష్ తన తాత భూమికి సంబంధించిన భూమి సమస్యపై ఆర్టిఐ దరఖాస్తు సమాచార హక్కు చట్టం 2005 సెక్షన్(2)(జీ(i) ప్రకారం రికార్డుల తనికి కొరకు అనుమతి ఇవ్వాలని దరఖాస్తు పెట్టుకోగ (పిఐఓ) అధికారి స్పందించి అనుమతి ఇవ్వగ తన తాత భూమికి సంబంధించిన రెవెన్యూ ఆఫీస్ గదిలో కోట రాజేష్ తన తాత భూమికి సంబంధించిన రికార్డులను తనిఖీ చేయగా ఫామ్ సెవెన్ రిజిస్టర్లు మాయం చేసిన భీమిని మండలంలోని రెవెన్యు అధికారులు తన ఫ్యామిలీ వాళ్లు పెద్దయ్యలు కోట రాజేష్ కు తెలవకుండా తనకు చెందాల్సిన భూమి వాటాను కూడా వాళ్ల పేరు పైననే రెవెన్యూ అధికారులకు ముడుపులు చెల్లించి పట్టాలు



చేసుకున్నారు అంటున్న కోట రాజేష్ ఆర్టిఐ దరఖాస్తు పెట్టుకోగా తప్పుడు సమాచారం ఇచ్చి చేతులు దులుపుకున్న మంచిర్యాల జిల్లాలోని భీమిని మండలంలోని రెవెన్యూ అధికారులు ఆ అధికారులపై త్వరలో లోకల్ పోలీస్ స్టేషన్ నుండి కేసు పెట్టడం మొదలుపెడితే హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర పోలీస్ అధికారి సార్ కు కంప్లీట్ పెట్టడం ఖాయం.అని అంటున్న కోట రాజేష్ ఇక కాస్కోండి

# పాశమైలారం పారిశ్రామికవాడలో పేలిన రియాక్టర్

**-సిగాచి రసాయన పరిశ్రమలో భారీ పేలుడు**
**-పేలుడు ఘటనలో 15 మంది మృతి**
**-ఐజీ సత్యనారాయణ**
**-ప్రమాదంలో 50 మందికి పైగా కార్మికులకు గాయాలు**

**పటాన్ చెరు: జూన్ 30 (నివాస న్యూస్ ప్రతినిధి)**

పటాన్ చెరు పాశమైలారం పారిశ్రామిక వాడలో సోమవారం ఉదయం సిగాచి రసాయన పరిశ్రమలో భారీ రియాక్టర్ పేలుడు జరిగింది. పేలుడు దాటికి పారిశ్రామిక వాడ ఒక్కసారిగా ఉలిక్కిపడింది. పరిశ్రమలోని భవనాలు కూలిపోయాయి. ఈ ప్రమాదంలో 30కి మంది శతఘ్రాతులను ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పాశమైలారంలో రియాక్టర్ పేలుడు ఘటనలో ఇప్పటివరకు 15 మంది చనిపోయినట్లు ఐజీ సత్యనారాయణ తెలిపారు. అగ్ని ప్రమాద ఘటన స్థలాన్ని ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఘటన స్థలంలో 6 మృతదేహాలు లభించాయన్నారు. చందానగర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ 9 మంది కార్మికుల మృతి చెందారని తెలిపారు. ఇప్పటివరకు 50 మంది కార్మికులు తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నారన్నారు. పేలుడు ప్రమాదంలో చాలామంది కార్మికుల పరిస్థితి విషమంగా ఉందని సమాచారం. రసాయన పరిశ్రమంలో నిత్యం సంబంధిత అధికారులు తనిఖీలు లేకపోవడం వల్లే ఈ ప్రమాదాలు చోటు చేసుకున్నట్టు స్థానికులు







పేర్కొంటున్నారు. ప్రమాద సంఘటన స్థలాన్ని పరిశీలించిన మంత్రులు దామోదర, వివేక్, మాజీమంత్రి హరీష్ రావు, కలెక్టర్ ప్రావిణ్య, ఎమ్మెల్యేలు మహిపాల్ రెడ్డి, చింతా ప్రభాకర్, మనిక్ రావు, ఎమ్మెల్సీ అంజి రెడ్డి, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, సంగారెడ్డి ఆర్డీవో రవీందర్ రెడ్డి, జిల్లా అధికారులు పరిశీలించారు.

# సుందర బందరు మా లక్ష్యం : మంత్రి కొల్లు రవీంద్ర

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

కృష్ణా : బందరుని అభివృద్ధి పథంలో నడిపించడమే తన తక్షణ కర్తవ్యమని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. నేడు మచిలీపట్నం మున్సిపల్ ఆఫీస్ పక్కన డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్ కార్యాలయానికి ఆనుకుని, సుమారు 10 డివిజన్లకు ఆనుకుని ఉన్న డ్రైన్ ఆక్రమణలకు గురవ్వడంతో ప్రజలు నిత్యం అవస్థలు పడుతున్నారు. గత ఐదేళ్లు పాలకులు పట్టించుకోకపోవడం. రాజాగారి సెంటర్ వద్ద కక్ష సాధింపు చర్యల్లో భాగంగా పనుల్ని నిర్లక్ష్యం చేయడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వంగవీటి రాధా వచ్చి ఇక్కడ షాపు ప్రారంభించారనే కక్షతో అభివృద్ధి పనుల్ని అడ్డుకున్నారు. రోడ్లపై నడవాలంటేనే ప్రజలు నిత్యం నరకం అనుభవించారు. వారి కష్టాలు చూసి.. అధికారంలోకి రాగానే పనుల్ని ప్రారంభించాం. ఆక్రమణలను తొలగించి అభివృద్ధికి శ్రీకారం చుట్టాం. రోడ్డుకు రెండు వైపులా డ్రైన్ నిర్మాణంతో పాటుగా, ఆక్రమణలను తొలగించి రోడ్డును విస్తరించాం. సుమారు రూ. 7.50 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాం. నెల రోజుల్లోనే పనులు పూర్తి చేస్తాం. మచిలీపట్నం అభివృద్ధికి ఈ ప్రాంతాన్ని మోడల్ గా అభివృద్ధి చేసి చూపిస్తాం.



మూడు నెలల పాటు బడ్జెట్ ఆమోదించకుండా అడ్డుకుంటున్న వైసీపీ నేతల్ని ఏమనాలో వారే సమాధానం చెప్పాలి. బందరు అభివృద్ధి కోసం ఇంతగా తాపత్రయపడుతుంటే బడ్జెట్ ఆమోదించడానికి ఏమైంది? కొడుకుని ఎలాగైనా గెలిపించుకోవాలనే లక్ష్యంతో గత ఎన్నికల ముందు కొబ్బరికాయలు కొట్టి డ్రామాలాడారు. 15వ ఆర్థిక సంఘం నుండి రావాల్సిన రూ. 10 కోట్లు నిధులు ఎందుకు రాలేదో సమాధానం చెప్పాలి. అమృత్ పథకం ద్వారా రావాల్సిన నిధులకు మ్యాచింగ్ గ్రాంట్స్ ఇవ్వకుండా మీరు చూపిన నిర్లక్ష్యం కారణంగా వెనక్కి వెళ్లిపోతే మేము ఏడాది కాలంలోనే రూ. 73 కోట్లు తీసుకొచ్చాం. రూ. 39 కోట్లతో రెండు ఎస్టీపీలు, వాటర్ సప్లైకి సంబంధించి రూ. 16 కోట్లు తీసుకొచ్చాం.

# అమలాపురంలో అలరించిన ఆకెళ్ళ బాల భాను అష్టావధానం

## అవధాన దీపశిఖ "బిరుదుతో అవధాని బాలభాను ఘనంగా సన్మానించిన అంతర్జాతీయ శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ అధ్యక్షులు డాక్టర్ కత్తిమండ ప్రతాప్





అమలాపురం నివాస్ న్యూస్ ప్రతినిధి జూన్ 30:ప్రముఖ మహిళా అష్టావధాని డాక్టర్ ఆకెళ్ళ బాల భాను అష్టావధానం అమలాపురంలో మున్సిపల్ పిల్లల పార్క్ నందు కోనసీమ మహిళా మండలి భవనం హాల్లో అంతర్జాతీయ సాహిత్య సంస్కృతిక సేవా సంస్థ శ్రీశ్రీ కళావేదిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా శాఖ కోనసీమ రచయితల సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ అధ్యక్షులు"కళా రత్న' డాక్టర్ కత్తిమండ ప్రతాప్ నిర్వహణలో అత్యంత రసవత్తరంగా జరిగింది.రెండు గంటలపాటు జరిగిన అష్టావధానం అందరిని అలరించింది.అవధాని బాలభాను కు "అవధాన దీపశిఖ" బిరుదుతో డాక్టర్ కత్తి మండ ప్రతాప్ ఘనంగా సన్మానించారు.అవధాన సంధాన కర్త శతావధాని జానదుర్గ మల్లికార్జునరావు ను శాలువ తో డాక్టర్ కత్తిమండ ప్రతాప్ ఘనంగా సన్మానించారు.శ్రీశ్రీ కళావేదిక జిల్లా శాఖ గౌరవ అధ్యక్షులు మున్సిపల్ వైస్ చైర్మన్ రుద్రరాజు నాని రాజు ఆమెకు మేమెంటో అందజేశారు.జిల్లా అధ్యక్షులు డాక్టర్ నల్లా నరసింహమూర్తి కన్వీనర్ డాక్టర్,బి.వి .వి.సత్యనారాయణ అవధానికి ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా జరిగిన సభకు శ్రీ శ్రీ కళావేదిక జాతీయ ఆర్గనైజింగ్ కార్యదర్శి మాకే బాలార్జున సత్యనారాయణ సభకు అధ్యక్షత వహించారు.ఆయన మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో అవధాన ప్రక్రియ విశిష్టతను వివరించారు. శ్రీశ్రీ కళావేదిక జిల్లా అధ్యక్షులు నల్లా నరసింహమూర్తి మాట్లాడుతూ అవధాన ప్రక్రియ క్రీస్తుశకం 13వ శతాబ్దం నుంచి ప్రారంభమైందని ,అవధానపక్రియ ఆంధ్రుల ప్రత్యేక సొత్తని అన్నారు.అవధానంలో ఆకోండి ధన్వంతరి అడిగిన సమస్య లోతైనది ఇవ్వటం జరిగింది. అటు చందస్సు లోనూ ఇటు వ్యాకరణం లోను కఠినంగా ఉన్నా సమస్యను అవధాని ఎంతో సులువుగా అందరి హృదయాలను ఆకట్టుకునే విధంగా ఆవిష్కరించారు.నల్లా నరసింహమూర్తి ఇచ్చిన దత్తపది కవిత నవత భవిత యువత పదాలతో కవుల విశిష్టత శ్రీ శ్రీ కళావేదికపై అడిగిన పద్యాన్ని ఎంతో చక్కగా వివరించారు.బీ.వీ.వి సత్యనారాయణ వర్ణన కోనసీమ అందాలపై అడిగిన పద్యానికి హృదయానికి అతుకునే విధంగా అవధాని ఎంతో సులువుగా వివరించారు.అనంతలక్ష్మి దేవి ప్రసంగం,ఆకట్టుకుంది.పృచ్ఛకులుగా,ఆకోండి ధన్వంతరి, దత్తపది నల్లా నరసింహా మూర్తి, వర్ణన బి.వి.వి.సత్యనారాయణ, న్యస్తాక్షరి తో పేల్ల రామలక్ష్మి, అప్రస్తుత ప్రసంగం పోలిశెట్టి అనంతలక్ష్మి దేవి,గంటానాదం యెండూరి సీత,పురాణ పఠనం ఆకోండి పవన్ కుమార్ శర్మ, ఆశువు.తోపేల్ల కృష్ణ పద్మిని పృక్షకులుగా అవధానాన్ని రక్తి కట్టించారు.చివర పృచ్ఛకులను డాక్టర్ కత్తిమండ ప్రతాప్ కుమార్ ఘనంగా సన్మానించారు.

# అభివృద్ధి, సంక్షేమం పై దృష్టి సారిద్దాం

## కేవిబి పురం మండల మీట్ లో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పిలుపు



కేవిబి పురం నివాస్ న్యూస్ ప్రతినిధి అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తమ ప్రాంత అభివృద్ధి, ప్రజల సంక్షేమం పై దృష్టి సారించాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పిలుపునిచ్చారు. సోమవారం కేవిబి పురం మండల సాదారణ సర్వ సభ్య సమావేశం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పాల్గొని మండలంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల పై చర్చించారు. అలాగే గ్రామాల్లోని సమస్యలపై సభలో చర్చించి, వాటి పరాష్కారానికి సభలో తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రధానంగా మండలంలోని కాళంగి ప్రాజెక్టు ఆధునికీకరణ పనులకు ప్రతిపాదనలు ఇప్పటికే ప్రభుత్వానికి పంపామని, నిధులు మంజూరు చేయించడానికి ముమ్మరంగా కృషి చేస్తున్నామన్నారు. అలాగే గ్రామాల్లో సీసీ రోడ్లు మురికి కాలువలు, త్రాగునీరు వంటి సమస్యల పరిష్కారం కొరకు ప్రతిపాదనలు తీసుకువస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు కు కృషి చేస్తానని ఎమ్మెల్యే చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్క కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అయిన తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్ వంటి సంక్షేమ పథకాలు అందేలా స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే కోరారు. పరిష్కారం కాని సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించడానికి కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. అనంతరం శాఖల వారీగా ప్రగతి నివేదికలను అధికారులు సభలో చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో అన్నీ శాఖలకు చెందిన అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# 25శాతం సీట్లు ఇవ్వని ప్రైవేటు స్కూళ్లపై కలెక్టర్ ఆగ్రహం



విజయనగరం:నివాస్ న్యూస్ ప్రతినిధి విద్యా హక్కు చట్టం ప్రకారం 25 శాతం సీట్లు భర్తీ చేయని నగరంలో ఐదు ప్రైవేటు స్కూళ్లు తెరపై కలెక్టర్ అంబేద్కర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.సోమవారం ప్రజా సమస్యలు పరిష్కార వేదిక లో పలువురు తల్లి తండ్రులు సీట్లు ఇవ్వడం లేదని కలెక్టర్ కి పిర్యాదు చేశారు. వెంటనే సంబంధించిన కలెక్టర్ డీఈఓ,ఆర్డీఓ తో పెళ్లి. పాఠశాలలను పరిశీలించి సీజ్ చేయాలని ఆదేశించారు.దీంతో నగరంలో డిల్లీ పబ్లిక్ స్కూల్ ఇతర స్కూళ్లకు ఆర్డీఓ, డీ ఈ ఓ వెళ్ళి తనిఖీలు డిల్లీ పబ్లిక్ స్కూల్, భాష్యం, సన్ స్కూల్, బిసెంట్ స్కూల్స్ లో అధికారుల తనిఖీలు చేపట్టారు.నిబంధనల ప్రకారం ఉండాల్సిన వసతులు, ఇతర మౌలిక సదుపాయాల పై ఆరా తీస్తున్నారు.

# మానవత నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

ఉండ్రాజవరం:నివాస్ న్యూస్ ప్రతినిధి మానవత ఉండ్రాజవరం శాఖ నూతన కార్యవర్గం ఎంపిక, సభ్యుల ప్రమాణ స్వీకారం పాలంగిలో సోమవారం ఘనంగా నిర్వహించారు. అధ్యక్ష, ఉపాధ్యక్ష, కోశాధికారులుగా ఉప్పలపాటి శ్రీనివాస్, ఐసెట్టి విజయరాజు, మట్టపర్తి భువన కుమార్ లతో పాటు సహాయ కార్యదర్శి, కోశాధికారి, డైరెక్టర్స్ బోర్డు, అడ్వైజరీ బోర్డ్, తదితర నూతన కార్యవర్గ సభ్యులు, ముఖ్య అతిథి, జిల్లా ఆత్మీయ సహకార కమిటీ చైర్మన్ సాగిరాజు జానకి రామరాజు ఆధ్వర్యంలో జరిగింది. విశిష్ట అతిథులుగా గమిని రాంబాబు, కే రాధా పుష్పవతి, బోయపాటి రామలక్ష్మి, కటారి సిద్ధార్థ రాజు, ఫణితిని పార్వతి, కోడూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




# 'వార్' బ్యూటీ హొయలు చూశారా!



తెలుగులో నాని హీరోగా నటించిన 'ఆహా కళ్యాణం' సినిమాలో హీరోయిన్‌గా నటించిన ముద్దుగుమ్మ వాణి కపూర్. తెలుగులో నాని హీరోగా నటించిన 'ఆహా కళ్యాణం' సినిమాలో హీరోయిన్‌గా నటించిన ముద్దుగుమ్మ వాణి కపూర్. సినిమా ఇండస్ట్రీలో తెరంగేట్రం చేసిన చాలా కాలం తర్వాత బ్రేక్ దక్కింది. 2013లో శుద్ధ దేశీ రొమాన్స్ సినిమాతో ఇండస్ట్రీలో నటిగా అడుగు పెట్టిన వాణి కపూర్ ఆ తర్వాత చేసిన ఆహా కళ్యాణం, బేఫికర్ సినిమాలు పెద్దగా ఆడకపోవడంతో దాదాపు అయిదు సంవత్సరాలు హిట్ కోసం వెయిట్ చేయాల్సి వచ్చింది. ఎప్పుడైతే ఈ అమ్మడికి హృతిక్ రోషన్ 'వార్' సినిమాలో నటించే అవకాశం దక్కిందో అప్పుడే ఈ అమ్మడి ఫేట్ మారిపోయింది. బాలీవుడ్‌లో వార్ సినిమా ఈమెకు బ్రేక్ ఇచ్చింది. ఆ సినిమా తర్వాత వరుసగా సినిమాలు చేస్తూ బిజీగా ఉంది. వార్ సినిమా తర్వాత వాణి కపూర్ బాలీవుడ్‌లో 2021లో బెల్ బాటమ్, చండీగఢ్ కరే ఆషికి సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమాలు సైతం వాణి కపూర్ క్రేజ్‌ను పెంచాయి. స్టార్ హీరోల సినిమాల్లో నటిస్తూ ఉండటంతో ఈ అమ్మడి క్రేజ్ పెరుగుతూ బాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్స్ జాబితాలో చేరింది. ప్రస్తుతం ఈ అమ్మడు బాలీవుడ్ టాప్ స్టార్ హీరోయిన్‌గా కొనసాగుతున్న విషయం తెల్సిందే. ప్రస్తుతం ఈ అమ్మడి చేతిలో నాలుగు సినిమాలు ఉన్నాయి. ఈమె నటించిన రైడ్ 2 సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. ఆ సినిమా విజయంపై వాణి కపూర్ చాలా నమ్మకంగా కనిపిస్తుంది. సినిమాల్లో ఈ మధ్య కాలంలో చాలా బిజీ అయిన వాణి కపూర్ సోషల్ మీడియాలో భారీ ఫ్యాన్ ఫాలోయింగ్‌ను సొంతం చేసుకుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ అమ్మడు దాదాపుగా 80 లక్షల ఫాలోవర్స్‌ను సొంతం చేసుకుంది. తన ఫాలోవర్స్‌ని ఎంటర్ టైన్ చేయడం కోసం వాణికపూర్ రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలను షేర్ చేయడంతో పాటు, రెగ్యులర్ సినిమా అప్‌డేట్స్, తన పర్సనల్ లైఫ్ కి సంబంధించిన ఫోటోలు, వీడియోలను షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా మరోసారి ఈమె తన అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. ఎప్పటిలాగే ఈసారి కూడా అందంతో ఆకట్టుకుంది. కలర్ఫుల్ ప్రోమో! లాంగ్ ఫ్రాక్‌లో సింపుల్ మేకోవర్‌తో, లూజ్ హెయిర్ స్టైల్‌తో సింప్లీ సూపర్ అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇంతటి అందగత్తెకు చాలా ఆలస్యంగా ఆఫర్లు వస్తున్నాయని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. మరికొందరు వాణి కపూర్ వయసు పెరుగుతున్నా కొద్ది మరింత అందంగా కనిపిస్తుందని అంటున్నారు. ప్రస్తుతం ఈమె నటిస్తున్న సినిమాల్లో రైడ్ 2 తో పాటు మరో రెండు లేదా మూడు సినిమాలు ఈ ఏడాదిలోనే ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు

# సౌత్ డైరెక్టర్లకు సిగ్నల్ పంపిన 'సాహెూ' బ్యూటీ


సాహెూ చిత్రంలో శ్రద్ధా కపూర్, జాక్విలిన్ ఫెర్నాండెజ్, మదిరా భేడి లాంటి భామలు నటించిన సంగతి తెలిసిందే. సాహెూ చిత్రంలో శ్రద్ధా కపూర్, జాక్విలిన్ ఫెర్నాండెజ్, మదిరా భేడి లాంటి భామలు నటించిన సంగతి తెలిసిందే. వీళ్లతో పాటు పోలీస్ అధికారి పాత్రలో కనిపించింది ఈవ్ లిన్ శర్మ. వాజీ నగరంలో స్పెషల్ పోలీసాఫీసర్ వింగ్ లో పని చేసే హాటెస్ట్ పోలీస్ అధికారిగా .. నీల్ నితిన్ కొలీగ్ గా కనిపించింది శర్మ గాళ్. అయితే సిన్సియర్ పోలీస్ అధికారిణిగా యూనిఫాంలో కనిపించిన ఈవ్ లిన్ ఒరిజినల్ గా బోల్డ్ అమ్మాయి. ప్రస్తుతం పెళ్లయి ఒక బిడ్డ తల్లి కూడా. అయినా కానీ తనలో ఎంతమాత్రం వేడి తగ్గలేదు అనేందుకు ఇదిగో ఇక్కడ ఈ ఫోటోనే ప్రూఫ్. నన్ను ఇలా చూస్తే జీవితం తలకిందులే! అనేంతగా కవ్విస్తోంది మరి. వేడి పెంచడం ఈ అమ్మడి రెగ్యులర్ హ్యాబిట్. సుదీర్ఘ కాలం బాలీవుడ్ లో ఉన్నా ఈవ్ లిన్ పెద్ద స్టార్ కాలేకపోయింది. బాలీవుడ్ లో యే జవానీ హై దివానీ- యారియాన్ లాంటి చిత్రాల్లో నటించిన ఈ భామ స్టార్ గా బిజీ అయిపోతుందని భావించినా ఆశించిన రేంజుకు చేరలేకపోయింది. బాలీవుడ్ లో సరైన గాడ్ ఫాదర్ లేకపోవడంతో ఈవ్ లిన్ కెరీర్ జర్నీ ఆశించినంతగా సాగలేదు. ఆ క్రమంలోనే ఆస్ట్రేలియలో డాక్టర్ వృత్తిలో ఉన్న తుషాన్ ని వివాహం చేసుకుంది. ఇక పెళ్లి తర్వాతా ఈవ్ లిన్ నటనా కెరీర్ మరింత నెమ్మదించింది. ప్రస్తుతం బాలీవుడ్‌లో రీఎంట్రీ కోసం సిద్ధమవుతోంది. మారిన ట్రెండ్ లో సౌత్ లోను నటించేందుకు ఈ భామ సిద్ధమేనని నిర్మాతలకు సిగ్నల్స్ పంపుతోందట. తాజాగా ఈవ్ లిన్




స్వయంగా షేర్ చేసిన రెడ్ హాట్ ఫోటోషూట్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారింది. ఈ ఫోటోగ్రాఫ్స్ లో ఈవ్ లిన్ స్పెషల్ గా కనిపిస్తోంది. అమ్మగా మారడానికి ముందు జీవితంలో ఇలా ఉన్నాను. మరపురాని ఇండియా షూట్‌కి తిరిగి వస్తున్నాను – ఎందుకంటే కొన్ని క్షణాలు రెండవ స్పాట్‌లైట్‌కు అర్హమైనవిఅని తాజా ఫోటోషూట్ కి క్యాప్షన్ ఇచ్చింది.

# నేహా షెట్టీ.. డైమండ్ లాంటి గ్లామర్ డోస్

తెలుగు తెరపై ఆకట్టుకునే అందంతో పాటు స్టైల్ స్టేట్‌మెంట్‌ను మిక్స్ చేస్తూ దూసుకుపోతున్న నెహా షెట్టీ.. తన లేటెస్ట్ ఫొటోషూట్‌తో మరోసారి సోషల్ మీడియాను షేక్ చేసింది తెలుగు తెరపై ఆకట్టుకునే అందంతో పాటు స్టైల్ స్టేట్‌మెంట్‌ను మిక్స్ చేస్తూ దూసుకుపోతున్న నెహా షెట్టీ.. తన లేటెస్ట్ ఫొటోషూట్‌తో మరోసారి సోషల్ మీడియాను షేక్ చేసింది. డ్రీమ్‌లా కనిపించే ఓ వైట్ లెహంగా లుక్‌లో నెహా చేసిన అటిట్యూడ్ పోస్.. ఫ్యాషన్ వలయంలో ఉన్నవారిని ఆకట్టుకుంది. ఈ లుక్‌లో ఆమె 'ఐ వాక్‌డ్ అవుట్ ఆఫ్ ఎ డ్రీమ్ బట్ మేక్ ఇట్ ఫ్యాషన్' అని క్యాప్షన్ పెట్టింది. వైట్ లెహంగాలో నెహా షెట్టి రాయలుక్‌లో బ్యూటీఫుల్ అనే కామెంట్స్ వస్తున్నాయి. ఈ లుక్‌లో ఆమె ఫోటోలపై నెటిజన్ల నుంచి భారీ స్పందన వచ్చింది. స్పెషల్‌గా ఆమె క్యారిజ్మా, మేకప్, జ్యూవెలరీ అన్ని బ్యూటిఫుల్‌గా బ్యాలెన్స్ అయ్యాయి. ప్రత్యేకించి ఆమె ఇచ్చిన ఐ ఎక్స్‌ప్రెషన్స్ ఈ ఫొటోలకు ఎనలేని గ్రేస్ తెచ్చాయి. నెహా షెట్టీ కెరీర్ విషయానికి వస్తే.. ఆమె మొదటిగా కన్నడ సినిమాల ద్వారా సినీ ప్రపంచంలోకి అడుగుపెట్టింది. తరువాత తెలుగు ఇండస్ట్రీలో డీజే టిల్లు వంటి సినిమాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆమె గ్లామర్‌తో పాటు ప్రొఫెషనల్ పెర్ఫార్మెన్స్ కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. 'రూల్స్ రంజన్', 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' వంటి సినిమాల్లోనూ నెహా నటనకు మంచి మార్కులు వచ్చాయి.



నివాస్ సినిమా న్యూస్



ఈశాన్యామహేశ్వరి